18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
26 మార్చి 2025 బుధవారం పేజీలు : 8

# న్యాయవాదిని హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధించాలి

## ఆమనగల్ బార్ అసోసియేషన్ డిమాండ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 25) హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్ ను కిరాతకంగా హత్య చేసిన నింది తునికి ఉరిశిక్ష వేసి శిక్షించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి మిగతా 2లో



### మున్సిపాలిటీ గ్రామాల్లో

# దళితుల ఇళ్లపై

## కన్నెర్ర చేసిన కమిషనర్

- కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీ గ్రామాల్లో పన్ను వసూల్లో కమిషనర్ కొరడా...
- ముందస్తు సమాచారం లేకుండానే పన్ను కట్టలేదని ఇళ్లకు తాళాలు వేసిన వైనం...
- గ్రామపంచాయతీ నుండి మారిన గ్రామాలకు మున్సిపాలిటీ విధివిధానాలు అర్థం కాక లబోదిబోమంటున్న బాధితులు...
- పాలన గాలికి వదిలేసి పన్నువసూళ్లకు తెగబడుతున్నాడని గ్రామస్తుల ఆగ్రహం...





మొయినాబాద్ మేజర్ న్యూస్( మార్చి 25 ): అప్పుడే కాపురానికి వచ్చిన కొత్త కోడల్లా అత్తగారింట్లో ఎలా మెలగాలో అత్త చీపురుతో కోడలు వీపు విమానం మోత మోగించినట్టుగా... కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలో కలిసిన గ్రామాల పరిస్థితి ఉంది పంచాయతీలు ఏర్పడ్డ మిగతా 2లో

### పారిశ్రామిక పార్కుకు భూములను ఇచ్చేందుకు సమ్మతి తెలిపిన

# రైతులకు నష్టపరిహారం ఇస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(మార్చి 25): పారిశ్రామిక పార్క్ కు భూములను ఇచ్చేందుకు సమ్మతి తెలిపిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన దుద్యాల మండలం హకీంపేటకు సంబంధించి 114 మంది రైతులతో సంప్రదింపులు కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... హకీంపెట్ గ్రామంలో మొత్తం పట్టా భూమి 146.34 గుంటల భూమి ఉందని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రైతులతో అగ్రిమెంటు తీసుకొని ముందుకు వెళతామన్నారు. జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ నిర్ణయం ప్రకారము అవార్డు, చెక్ డిస్ట్రిబ్యూషన్ ఉంటుందన్నారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఒకే విడత లో చెక్కుల ద్వారా నష్ట పరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, అర్హత మేరకు ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ( రెవెన్యూ)లింగ్యా నాయక్ , తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీధర్ రెడ్డి ,టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓ.వి.టీ. శారద, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, దుద్యాల మండలం తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పల్లె దవాఖానాల్లో వైద్య సేవలపై

# అవగాహన పెంపొందించాలి

- ఓపి పేషెంట్ల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ గౌతమ్



దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 25): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం మంగళవారం కూకట్‌పల్లి మండలంలోని హౌసింగ్ బోర్డు 4వ ఫేజ్‌లో ఉన్న పల్లె దవాఖానా ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పలు కీలక సూచనలు చేశారు.

**వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించండి:** పల్లె దవాఖానాలో అందుతున్న వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నదే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సేవలపై అవగాహన పెరిగితే ఒపి పేషంట్ల సంఖ్య స్వయంగా పెరుగుతుందన్నారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మెడికల్ సిబ్బంది నియామకం తక్షణం అవసరం:** దవాఖానా సేవలు సక్రమంగా కొనసాగాలంటే మెడికల్ ఆఫీసర్లు విధుల్లో తప్పకుండా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న సిబ్బంది సంఖ్య, వారి హాజరు, పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. అవసరమైతే తక్షణమే కొత్త సిబ్బందిని నియమించాలని సూచించారు. మిగతా 3లో



# కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 25):కోడిపందాలు ఆడుతున్న 13 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ బాలాజీ వెంచర్ వద్ద కోడిపందాలు ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మహేశ్వరం జోన్ ఎస్ఓటి పోలీసులు, పహాడీ షరీఫ్ పోలీసులతో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో కోడిపందెంలో పాల్గొన్న 13 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. 1) తెన్నేరు వెంకటేశ్వర్లు (56) మే , జల్ పల్లి గ్రామం,2) తన్నేరు బ్రహ్మయ్య(43) మే ,జియాగూడ,3) బాదినేటి వీరబాబు (58) శ్రీ రామ కాలనీ జల్ పల్లి గ్రామం, 4) బారు బోయిన నాగరాజు (35) మే , మధుబన్ కాలనీ, 5) వజ్జే హరీష్(33) మధుబన్ కాలనీ, 6) మహిపాల్ వెంకటేశ్వర్ (50) మధుబన్ కాలనీ, 7) వేగేసిన ఉదయ్ భాస్కర్ (30) మధుబన్ కాలనీ, 8) తన్నేరు రవీందర్(35) జల్ పల్లి గ్రామం 9) వివాకుల వీర్రాజు (62) మధుబన్ కాలనీ, 10) చెరుకూరు గోపి (30) కాటేదాన్, 11) అట్ట పంతుల వెంకట్ రావు(35) మిగతా 2లో

# న్యాయవాదిని హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధించాలి

*మొదటిపేజీ తరువాయి...*

దుడ్డు ఆంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. న్యాయవాది హత్యను నిరసిస్తూ మంగళవారం ఆమనగల్లు పట్టణంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి ప్లే కార్డులు చేత భూని కోర్టు ఆవరణ నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్య కేసు సత్వర విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి వెంటనే విచారణ జరిపి నిందితునికి ఉరిశిక్ష విధించెల ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా న్యాయవాదులకు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రామకృష్ణ, శేఖర్, మధు, మల్లేష్,జగన్ గౌడ్, గణేష్, సంతోష్, కృష్ణ, మల్లేష్, శిరీష్, బిక్కు నాయక్, మురళి కృష్ణ, నరేందర్, సర్దార్, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్



*మొదటిపేజీ తరువాయి...* మధుబన్ కాలనీ, కాటేదాన్, 12) బిసల్ సింగ్ (27) కాటేదాన్ రాజేంద్రనగర్, 13) దేవరకొండ అంకయ్య (26) ఓట్ల హోమ, కాటేదాన్ రాజేంద్ర నగర్. వాసులుగా గుర్తించి వారి వద్ద నుంచి రూ.13,610 నగదు, 16 కోడి కత్తులు, రెండు కోళ్ళు,5, కోడిపందాల త్రెడ్ లు, 10 మొబైల్ ఫోన్లు, 8 స్మార్ట్ మొబైల్స్, రెండు కీప్యాడ్ మొబైల్స్‌ను స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

# హత్య కేసు నిందితులకు రిమాండ్

- వివరాలు వెల్లడించిన సీఐ సీతారాం

కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 25):
కందుకూరు మండలంలో లేమూర్ గ్రామం దగ్గర దారుణంగా వ్యక్తిని హత్య చేసిన నిందితులను మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కె.సీతారం వెల్లడించారు.కందుకూరు మండలం సరస్వతీగూడ గ్రామానికి చెందిన మొలగాసి సుధాకర్ (34) అదే గ్రామానికి చెందిన సల్ల శమంత అలియాస్ శశికళకు వివాహం కాకముందే పరిచయం ఉందని, శమంతకు హైద్రాబాద్‌కు చెందిన వ్యక్తితో వివాహం జరుగగా భర్త గుండెపోటుతో మరణించాడని,అప్పటి నుండి తన కూతురుతో తల్లి గారి ఇల్లు అయిన సరస్వతీగూడలో ఉంటున్నది.

అయితే సుధాకర్ శమంతను పెళ్ళి చేసుకుంటానని చెప్పి ఆమెతో చనువుగా ఉంటూ మాటాలడుతుండే వాడు, ఇట్టి విషయం తెలిసిన శశికళ అన్న మాదరమోని శేఖర్, తమ్ముడు వినయ్‌లు గతంలో ఇద్దరి మందలించారు. కొన్ని రోజుల కిందట శమంత తన అవసర నిమిత్తం సుధాకర్ వద్ద అప్పుతీసుకున్నట్లు తెలిసిందన్నారు. అయితే 22 వ తేది శనివారం మధ్యాహ్నం సమయంలో సుధాకర్ శశికళ ఇంటికి కత్తిపట్టుకుని డబ్బులు అడగగా అక్కడే శమంత అన్న, తమ్మునితో సుధాకర్‌కు గొడవ జరిగినది. ఇట్టి విషయంపై శమంత కందుకూరు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయిందని తెలిపారు. విషయం తెలుసుకున్న సుధాకర్ అదే రోజు తాను తన తల్లి వసంతతో ఫిర్యాదు చేయడానికి బైక్ పై వెళ్తున్న సమయంలో సాయత్రం 5:30 గంటలకు లేమూర్ గ్రామం దాటగానే పథకం ప్రకారం సుధాకర్ విచక్షణ రహితంగా దాడి చేయగా తీవ్రగాయాలు కాగా చనిపోయాడనుకుని అక్కడి నుండి శేఖర్, వినయ్‌లు పారిపోయారు. వెంటనే తుక్కుగూడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆదివారం తెల్లవారు జాములు మరణించారని తెలిపారు. ఇట్టి విషయమై మృతుని తమ్ముడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం పోలీసు టీంలు గాలించి మంగళవారం ఉదయం నిందితులను అదుపులోకి తీసుకుని విచారించి మహేశ్వరం కోర్టులో హాజరు పరిచి తదుపరి డిమాండ్ తరలించినట్లు సీఐ తెలిపారు.

# మీర్పేట్ ఇంటి పన్నులు తగ్గించే వరకు...బిజెపి పోరాటం తగ్గేదే లేదు...

- 27న రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయండి
- ఎల్లవేళ బిజెపి మీర్పేట్ ప్రజలకు అండగా నిలబడుతుందినీ బిజెపి ఎంఎంసీ అధ్యక్షులు

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 25):మీర్పేట్ కార్పొరేషన్ ఇంటి పన్నులను తగ్గించే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం తగ్గేదే లేదని ఈనెల27న రిలే నిరాహార దీక్షతో దర్నకు మీర్పేట్ మున్సిపల్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరిబిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ప్రజలందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్నులు విపరీతంగా పెంచి గృహ యజమానులను తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నా నేతృతంలో మంగళవారం జిల్లెల్ గూడ లో ఎం.ఎం.సి బిజెపి అధ్యక్షులు పలువురు నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెంచిన ఇంటి ట్యాక్సీల గురించి ఈ విషయ మై గతంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కమిషనర్ లాకి వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేదన్నారు. గురువారం నాడు అనగా ఈనెల 27వ తేదీ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నాకు భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చారు. పక్కనే ఉన్న జిహెచ్ఎంసిలో గాని బి ఎం సి లో గాని లేని విధంగా మీర్పేట్ కార్పొరేషన్ లో ఇంటి ట్యాక్స్ లు పెంచడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇట్టి విషయంపై గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ శాసన సభ్యురాలు వారి వారి పబ్బం గడుపుకో



ఇంటి పన్నులు తగ్గించాలని 27న ధర్నాకు పిలుపునిచ్చిన బిజెపి నేతలు.

వడానికి మీర్పేట్ ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టు కోలేకపోయా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ట్యాక్సీ ల పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనందున మీర్పేట్ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మీర్పేట్ ఇంటి ట్యాక్సీ లను తగ్గేవరకు ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ అండగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు మహిళలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంటి ట్యాక్సను తగ్గించేంతవరకు ఈ పోరాటం ఆగదని బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ ముక్తకంఠంతో వెల్లడించారు. ఈ కార్య క్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, మాజీ ప్రజా ప్రతినిధులు ఏ. భీమ్రాజ్. ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, కె.గౌరీ శంకర్, గాజుల మధు,గడ్డం జగన్,స్థూల ప్రభాకర్, సిద్ధల శ్రీనివాస్ యాదవ్,ధ్యాసని తిరుపతిరెడ్డి, శ్యాంసుందర్, సత్తయ్య,మల్లికార్జున్,సుధాకర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ గ్రామాల్లో దళితుల ఇళ్లపై కన్నెర్ర చేసిన కమిషనర్

*మొదటిపేజీ తరువాయి...* నాటి నుండి ఇప్పటివరకు గ్రామపంచాయతీ విధివిధానాల్లో నడుచుకున్న గ్రామ ప్రజలు ఇప్పుడే కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీ విధివిధానాలు ఏంటి అన్న విషయం అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు మున్సిపాలిటీ విధివిధానాలపై అవగాహన కల్పించాల్సిన మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ హఠాత్తుగా వచ్చి ఇండ్లకు తాళాలు వేసి మీరు ఇంటి పన్ను కడితేనే తాళాలు ఇస్తామని లేదంటే జప్తు చేస్తామని బెదిరించడం మున్సిపాలిటీ గ్రామ ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నాయి వివరాల్లోకి వెళితే మంగళవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంకేపల్లి గ్రామంలో పన్ను కట్టడం లేదని షట్టర్లకు స్వయంగా కమిషనర్ వెళ్లి తాళాలు వేయించారు అక్కడ ఉన్న ఇంటి యజమానులు మాకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఇలా ఇళ్లకు తాళాలు వేయడం సరైనది కాదని మాకు కొంత సమయం ఇస్తే పన్ను కడతామని కమిషనర్ను ప్రాధేయపడ్డారు అయినా కమిషనర్ వినకుండా పన్ను కడితే తప్ప తాళాలు ఇవ్వనని బాధితులను బెదిరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు కనీసం నోటీసులు ఇవ్వకుండా తాళాలు వేయడం సరికాదని గ్రామస్తులు కమిషనర్ను ప్రశ్నించగా నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని నేను గజిటెడ్ ఆఫీసర్ ని నన్ను ప్రశ్నించే హక్కు లేదని సమాధానం చెప్పడంతో గ్రామస్తులు కంగుతున్నారు గ్రామంలో పారిశుభ్రత లోపించిందని మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని రోడ్లు సరిగా లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతుంటే వాటిని పట్టించుకోకుండా పన్నువసులపైన రాక్షస తత్వాన్ని ప్రదర్శించడం కమిషనర్ కు సరైనది కాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు

**ఎన్కేపల్లి గ్రామస్తుడు బాధితుడు ప్రభు చరణ్...:**

చాలా కాలం నుండి గ్రామపంచాయతీ విధివిధానాల్లో నడుచుకున్నాం మా గ్రామం ఇప్పుడు కొత్తగా మున్సిపాలిటీ పరిధిలో కలిసింది కానీ మున్సిపాలిటీ విధివిధానాలేంటి పన్నులు ఎలా కట్టాలి కరెంట్ బిల్లులు ఎలా కట్టాలి గ్రామంలో పారిశుద్ధ్యం ఎవరు చేస్తారు ఎవరిని అడగాలి గుంతలుగా ఏర్పడ్డ రోడ్లను ఎవరు బాగు చేస్తారు మేము ఏ అధికారులను ప్రశ్నించాలే అన్న విషయంపై మున్సిపల్ కమిషనర్ గ్రామస్తులకు ముందస్తుగా అవగాహన కల్పించిన తర్వాత పన్ను వసూళ్లకు వస్తే బాగుండేది కనీసం నోటీసులు ఇవ్వకుండా హఠాత్తుగా ఇళ్లకు తాళాలు వేయడం సరే ఇది కాదు అడిగితే నేను గజిటెడ్ ఆఫీసర్ ని అని ప్రజలను బెదిరించడం ఆయన అహంకారానికి నిదర్శనంగా కనిపిస్తుందని అన్నారు సర్పంచుల పాలన అయిపోయిన నాటి నుండి అధికారుల పాలనలో గ్రామంలో పరిశుభ్రత కరువైంది మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావడం లేదు ప్రకృతి వనాలు ఎండిపోతున్నాయి గ్రామాల వీధుల్లో గుంతల రోడ్లు ఇలా గ్రామాల్లో అనేక సమస్యలు కమిషనర్ కు దర్శనం ఇస్తున్న వాటన్నిటినీ వదిలేసి తనలోని రాక్షసత్వాన్ని అమాయక ప్రజలపై ప్రదర్శించడం సరైంది కాదు.

# నందిగామ అయ్యప్ప దేవాలయానికి విరివిగా విరాళాలు

- రూ. 5,01,116/-ల విరాళం అందజేసిన కొత్తూర్ మాజీ ఎంపిపి పిన్నింటి మధుసూధన్‌రెడ్డి
- రూ. 25,119/-ల విరాళం అందజేసిన మాజీ వార్డుసభ్యులు బుడ్డగొల్ల ఈశ్వర్



ఆలయ పునఃనిర్మాణానికి విరాళం అందిస్తున్న మాజీ ఎంపిపి మధుసూధన్‌రెడ్డి

నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 25):
నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పదేవాలయ పునర్నిర్మాణ పనులు వడివడిగా సాగుతున్నా యి. ఈమేరకు ఆలయ నిర్మాణానికి భక్తులు, దాతలు, వివిధ పార్టీలకు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధుల నుండి విరాళాలు విరివిగా అందుతున్నాయి.
ఈక్రమంలో మంగళవారం అయ్యప్ప దేవాలయాన్ని కొత్తూర్ మాజీ ఎంపిపి పిన్నింటి మధుసూధన్‌రెడ్డి సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణానికి తనవంతుగా 5లక్షల వెయ్యి నూటపదహారు రూపాయాల విరాళాన్ని గురుస్వామి గిరీష్‌నాయర్, ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళ దాత మధసూధన్ రెడ్డిని ఆలయకమిటి ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా నందిగామ మాజీ వార్డుసభ్యులు బుడ్డగొల్ల ఈశ్వర్ ఆలయాన్ని సందర్శించి మాలధారణ భక్తులు, ఆలయకమిటి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయ పునర్నిర్మాణానికి తనవంతుగా 25వేల 119 రూపాయల విరాళాన్ని ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయకమిటి సభ్యులు, మాలధారణ భక్తులు ఈశ్వర్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,, శంషాబాద్ మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య, మాజీ సర్పంచ్‌లు జిల్లెల్ల వెంకట్‌రెడ్డి, జెట్ట కుమార్, నాయకులు శ్రవణ్ పట్వారీ, మాజీ వార్డు సభ్యులు గంగిశెట్టి చెన్నయ్య, బి.శ్రీనివాస్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు బి,సుదర్శన్ గౌడ్, ఎదిరే శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విరాళదాతను సత్కరిస్తున్న ఆలయకమిటి సభ్యులు, మాలధారణ భక్తులు

# పల్లె దవాఖానాల్లో వైద్య సేవలపై అవగాహన పెంపొందించాలి

మొదటిపేజీ తరువాయి...

**రిజిస్టర్ల పరిశీలన ? మందుల పంపిణీలో లోపాలపై అసంతృప్తి**

ప్రసవాలు, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ వంటి వైద్య సేవల రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, రోజూ తీసుకునే రక్త నమూనాల గణాంకాలు కూడా తెలుసుకున్నారు. మందుల గదిలో నిర్వహణ తీరును పరిశీలించి, గత నాలుగు నెలల మందుల పంపిణీ నమోదు సరైన పద్ధతిలో జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

**బస్తీ దవాఖానాలో సేవల విస్తరణపై దృష్టి**

తదుపరి దశలో బాలాజీ నగర్ లోని బస్తీ దవాఖానాను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడి వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ రిజిస్టర్లు, టెలిమెడిసిన్ సేవలు, ప్రత్యేక విభాగాలకు వచ్చే రోగులకు అందించే చికిత్స విధానాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**నిత్య నివేదికలు తప్పనిసరి**

ప్రతి రోజు ఓపి పేషంట్లకు అందిన వైద్య సేవల వివరాలను ట్యాబ్‌లో




నమోదు చేసి, వాటిని కలెక్టర్‌కు రోజూ నివేదికగా పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారిణి ని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీ, కూకట్‌పల్లి తహసీల్దార్ స్వామి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్ సమస్యలపై అసెంబ్లీలో గళ మెత్తిన ఎమ్మెల్యే బుయ్యాని

- ఇక్కడ అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి
- వర్ష కాలం అనేక కాలనీలు నీటిలో మునిగి పోతున్నాయి
- మిషన్ భగీరథ నీరు సరిపోవడం లేదు.. కాగ్నా నది నీరు కావాలి
- అభివృద్ధికి అధిక నిధులు ఇవ్వండి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 25):
వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ లో నెలకొని ఉన్న అనేక సమస్య లపై స్థానిక ఎమ్మెల్యే మంగళవారం నాడు జరిగిన అసెంబ్లీ లో ప్రస్థావించారు. సమస్య లపై మాట్లాడడానికి ఎమ్మెల్యే కు అవకాశం రాగానే ఎమ్మెల్యే అనేక సమస్య లపై గళ మెత్తరు. నాలుగు రోజుల క్రితమే కోట్ పల్లీ ప్రాజెక్టు అభివృద్ధి గురించి మాట్లాడిన ఎమ్మెల్యే మళ్ళీ మాట్లాడే అవకాశం పొంది మున్సిపల్ సమస్య లపై సుదీర్ఘాంగా మాట్లాడారు.

ఉమ్మడి హైదరాబాద్ జిల్లాలోనే 1953లోనే తాండూరు మున్సిపాల్టీ గా ఏర్పడింది అని, అప్పట్లో కొన్ని వేల జనాభా తోని ఏర్పడి ఇప్పుడు మూపై ఆరు వార్డులతో డెబ్బై వేల ఓట్ల జనాభా తోని కొనసాగుతుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇక్కడ వివిధ రాష్టలకు చెందిన వారు అధికంగా ఉంటారు అని ఒక్క లక్షకు పైగా మంది ఉన్నారని గుర్తు చేశారు. ఈ ప్రాంతం లో మూడు అతి పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నవి అని, అలాగే వేలాది ఎకరాల్లో రాళ్ల గనులు, సుద్ద గనులు, ఎర్ర మట్టి భూములు ఉన్నాయి అని, ఇందులో పనిచేస్తున్న ఇతర ప్రాంతాల వారు నివాసం ఉంటున్నారు అని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా సౌకర్యాలు లేవు అని




అన్నారు. నగర్ కర్నూల్ ప్రాంతం నుండి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయి అని ఆ నీళ్లు సరిపోవడం లేదు అని చెప్పారు. తాండూరు టౌన్‌కు ముందు నుండి కాగ్నా నది నుండి నీటి సరఫరా జరుగుతుంది అని ఐతే 1965లో పైపు లైన్స్ వేసి మోటార్స్ ఏర్పాటు చేశారు అని ఇప్పుడు పైప్ లైన్, మోటార్స్ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది అని, మోటార్ లో ఏదైనా పరికరం పోతే మన ఉమ్మడి రాష్టంలో దొరకాయి అని, వాటి కోసం పంజాబ్, హర్యానా, రాష్టాల నుండి తెప్పించే పరిస్థితి ఉన్నదని అన్నారు. కొద్దీ పాటి వర్షలు పడితే టౌన్ లోని కొన్ని కాలనీలు నీటిలో మునిగి పోతున్నావి అని చెప్పారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు ఎలాంటి అభివృద్ధి చెయ్యలేదు అని వారి వారి గొడవలతోనే కాలం గడిపారు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇక్కడ నెలకొని ఉన్న అనేక సమస్య పరిస్కారం కోసం అధిక నిధులు ఇవ్వాలి అని కోరారు అనేక సమస్య లను స్పీకర్ దృష్టికి తెచ్చి సంబంధిత మంత్రికి ఎమ్మెల్యే తెలిపారు ఎమ్మెల్యే చెప్పిన సమస్య లను నోట్ చేసుకున్నాం అని సంబంధిత మంత్రి ప్రకటించారు ఇదిలా ఉండగా అనేక సమస్య లను అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన తేవడంతో తాండూరు వాసులు అభినందిస్తున్నారు.

# రైతుల సంక్షేమమే రేవంత్ సర్కార్ లక్ష్యం

- కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి మూడు చింతలపల్లి మండలానికి నీటి విడుదల
- ప్రత్యేక చొరవ చూపిన ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

శామీర్‌పేట, మేజర్ న్యూస్, (మార్చి,25):రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు.మండలంలోని అనేక గ్రామాల్లో భూగర్భజలాలు దారుణంగా తగ్గిపోవడంతో, పంటలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను మూడు చింతలపల్లి మండలానికి చెందిన రైతులు ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు.స్వయంగా రైతులుగా ఉన్న వజ్రేష్ యాదవ్, నర్సింలు యాదవ్ తక్షణమే స్పందించి, కొండపోచమ్మ రిజర్వాయర్ ఇరిగేషన్ అధికారులతో చర్చలు జరిపారు. వారి చొరవతో మంగళవారం నుంచి కొండపోచమ్మ రిజర్వాయర్ కాల్వ ద్వారా మూడు చింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు నీటిని విడుదల చేశారు.నీటి విడుదల సందర్భంగా రైతులు ప్రత్యేక పూజలు



కొండపోచమ్మ రిజర్వాయర్ కాలువ గుండా
నీటిని విడుదల చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్, నర్సింలు యాదవ్ కృషిని కొనియాడుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోసకాయల వెంకటేష్, బాల్ నరసింహ, గుర్రం బస్వా రెడ్డి, బుద్ధి సత్తయ్య, బుద్ధి ఆంజనేయులు, ఇరిగేషన్ ఏఈ రాజశేఖర్, వివిధ గ్రామాల రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐనాపూర్ గ్రామంలో ఇఫ్తార్ విందు



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 25): దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో సమాజ సేవకుడు భాస్కర్ గౌడ్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ముస్లిం సోదరులకు మంగళవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ముస్లిం సోదరులందరూ అల్లాను వేడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక, ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు సర్దార్, జహంగీర్, ఖదీర్, రహీం, సలీం, గ్రామస్తులు ఆశన్న గౌడ్, నల్ల సాయిలు, రవికుమార్ గౌడ్, బుసని కృష్ణయ్య, నల్ల నర్సింలు, ఎర్ర రాములు, శేషముల వెంకటయ్య, బోయిని రఘు, పొట్ట అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ పరికరాలు

బొంరాస్‌పేట్, మార్చి 25 (మేజర్‌న్యూస్): ప్రభుత్వం రాయితీపై అందించే వ్యవసాయ పరికరాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రాయితీపై అందించే వ్యవసాయ పరికరాల కోసం పట్టాపాసు బుక్ కలిగిన ఎస్సీ, ఎస్టీ, జనరల్ మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, జనరల్ మహిళలకు 50 శాతంతో పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. లో రూపాయల లోపు లబ్ధి పొందే రైతులు కనీసం ఎకరంలోపు వరకు భూమి కలిగి ఉండాలన్నారు. లక్ష లేదా అంతకంటే ఎక్కువ లబ్ధి పొందే రైతులు కచ్చితంగా ఎకర భూమి కలిగి ఉండాలని తెలిపారు. నాఫ్సాక్ స్పేయర్ (6), బ్యాటరీ స్పేయర్ (6), రోటోవేటర్ (2), సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ (1) డిస్క్ హ్యారో, కల్టివేటర్, ఎంబీ ప్లవ్, కేజీవీల్ (6) పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్‌కు సంబంధించిన పరికరాలకు ఆర్‌సీ జిరాక్స్, ఫోటోతో పాటు నేల సారంకు ంబంధించి సాయిల్ హెల్త్‌కార్డు, బ్యాంకు పాసుబుక్‌తో ఈ నెల 26లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతులు తమ దరఖాస్తులను బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అందించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కమిటీ కన్వీనర్‌గా మండల వ్యవసాయ అధికారి, సభ్యులుగా తహసీల్దార్, ఎంపీడీవోలు వ్యవహరిస్తారని తెలిపారు.

# కాంగ్రెస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట్, మార్చి 25 (మేజర్‌న్యూస్): కాంగ్రెస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండలంలోని కొత్తూర్ నుంచి మహంతీపూర్ వరకు బీటీ రోడ్డు పనులకు ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అదే విధంగా కొత్తూర్‌లో పల్లె దవాఖానా, డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, అంజిల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, కాంగ్రెస్ నాయకులు సంతోష్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు భీమ్‌రావు, మాజీ ఎంపీటీసీ భీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట పడేనా..?

- ఓ వైపు సీజ్, మరో వైపు డంపులు



ఇసుక డంపులను సీజ్ చేసిన ఆర్ఐ శిరీష

బొంరాస్‌పేట్, మార్చి 25 (మేజర్ న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలో అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్ట పడేనా..? అనే విమర్శలు వెలువడుతున్నాయి. అక్రమ ఇసుక వ్యాపారులు అధికారుల అండతో తమ ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తున్నా.. పట్టించుకునే అధికారులు కరువయ్యారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. అక్రమ ఇసుక వ్యాపారంపై ఫిర్యాదులు అందితే రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లి నామమాత్రంగా సీజ్ చేయడమే తప్ప చేసేదేమి లేదనే విధంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదీలా ఉండగా మంగళవారం బొంరాస్‌పేట్ మండలంలోని దుప్‌చర్ల గ్రామ శివారులో ఆర్ఐ శిరీష సిబ్బంది రవి, పాండుతో అక్కడికి వెళ్లి డంపు చేసిన 19 ట్రాక్టర్‌ల ఇసుకను సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను త్వరలో వేలం వేయనున్నట్లు ఆమె తెలిపారు.

## అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

● సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్



వివోఏలను అరెస్టు చేసిన పోలీసులు

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 25) ఆశా వర్కర్లను,వీఓఏ లను అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ అన్నారు. మంగళవారం వివోఏలు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పిలుపునివ్వడంతో పోలీసులు నిర్బంధంగా అక్రమ అరెస్టు చేశారని ఆయన ఖండించారు. గతంలో ప్రభుత్వాలు పోలీసుల దౌర్జన్యాలతో ఏమీ సాధించలేదని నాడు కేసీఆర్ కార్మికుల పట్ల దమన కాండ పాటిస్తే ప్రభుత్వం నుండి దించిన విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు. సోమవారం ఆశా వర్కర్లపై పోలీసులు జరిపిన దాడులకు నిరసనగా కందుకూరు మండల కేంద్రంలో శ్రీశైలం రహదారిపై ధర్నా నిర్వహించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాకముందుకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లావణ్య సుశీల విజయ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల దోపిడిని అరికట్టాలి

● మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్



విద్యాధికారికి వినతి పత్రం అందజేస్తున్న అధ్యక్షులు మహేష్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 25): కళాశాలల దోపిడిని అరికట్టాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్ అన్నారు. అనుమతులు లేని ప్రైవేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భూక్యనాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ప్రైవేట్ కళాశాలలు విద్యాసంవత్సరానికి ముందే ప్రవేశాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. కోచింగ్, కార్పోరేట్ విద్యా అనే మోజులో విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నా కళాశాలలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్య సంస్థలను నియంత్రచకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైన బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పవిత్ర మాసంలో మసీద్ నిర్మాణం శుభసూచికం

● మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్



మసీద్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాస్, పెద్దలు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 25): పవిత్ర రంజాన్ మాసంలో మసీద్ నిర్మాణం శుభసూచికమని మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ అన్నారు. మండంలోని బాచుపల్లిలో మంగళవారం దర్గా వద్ద మసీద్ నిర్మాణ పనులను ముస్లీ మతపెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో ఉన్న దర్గావద్ద ప్రతి సంవత్సరం గంధం పండుగ ఘనంగా జరుతుందని, ప్రతి శుక్రవారం భక్తులు దర్శించడానికి వస్తుంటారని పేర్కొన్నారు. ముస్లీం పెద్దలు ఎండి మదర్ సాబ్, ఎండి జాహంగీర్‌ల ఆధ్వర్యంలో అంచెలంచెలుగా అభివృద్ధి జరుతుందని తెలిపారు. కార్యక్రమంలో కె.శ్రీశైలం, చెన్నయ్య,థామస్‌రెడ్డి, డి.శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల పిహెచ్‌సి 30 పడకల స్థాయి పెంపుతో పేదలందరికి మేలు

● మాడ్గుల పిహెచ్‌సిని సిహెచ్‌సిగా మార్చుతూ రూ. 12.70కోట్ల నిధులు మంజూరుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

● స్థాయి పెంపుకు కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి, సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ్మాలకు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు

● ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి




ఎమ్మెల్యేను సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఎంసి మాజీ చైర్మన్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 25): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదలు ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన మాడ్గుల మండల ప్రజల ఇబ్బందులు గుర్తించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 10 పడకల స్థాయి కలిగిన మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 30 పడకల స్థాయితో కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మార్చి భవన నిర్మాణం, ఆధునిక వైద్యపరికరాలు, వసతుల ఏర్పాటుకు 12కోట్ల 70లక్షల రూపాయలు మంజూరుచేయడం హర్షణీయమని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. పిహెచ్‌సి స్థాయి పెంపుకు కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మలకు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల పిహెచ్‌సిని కమ్యూనిటి హెల్త్‌సెంటర్ స్థాయికి పెంచుతూ ఇటీవలే ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో మంగళవారం మాడ్గుల మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించి మండల కృతజ్ఞతలు తెలిపినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మార్చడంతో 24గంటల పాటు వైద్యులు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలందరికి మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, భరత్ గౌడ్ , శ్రీనుగౌడ్ తదితరులు పాల్గొన్నార ని ఏఎంసి మాజీ చైర్మన్ బికెఆర్ వివరించారు.

## నిరుద్యోగుల ఆశలను తుంగలో తొక్కిన కేంద్ర ప్రభుత్వం

● మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్



నిరసన తెలుపుతున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 25); కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలను నీరుగార్చిందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, విమర్శించారు. జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ బాను గారి ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వంనికి వ్యతిరేకంగా 'నౌకరి దో జంజీరే నహి'అనే నినాదంతో ఢిల్లీ కేంద్రంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దయా సాగర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఆద్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీలకు దోచిపెడుతూ కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ... ఏకచిత్రాధిపత్యం చేయాలనే ధోరణితో వివరిస్తుంది తప్ప సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు చేస్తానన్న మాటను తుంగలో తొక్కి యువతకు ఉద్యోగాలు లేవు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని అన్నారు. సామాన్య నుంచి ప్రతి ఒక్కరి దగ్గర రూపాయి చిల్లర కూడా లేకుండా చేసి దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నటు వంటి బీజేపీ ప్రభుత్వం దేశాన్ని మరో 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్ళిందిఅని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సెక్రెటరీ సందీప్ రెడ్డి ,బాలాపూర్ మండల ప్రెసిడెంట్ పార్వతి రవి కాంత్ రెడ్డి , మహేశ్వరం మండల ప్రెసిడెంట్ రాజు గొల్లూరు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఇజ్రాయిల్‌ను హత్యచేసిన నిందితున్ని ఉరితీయాలి

● ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు గణేష్‌గౌడ్



నిరసన ర్యాలీలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 25): హైద్రాబాద్ ఐ.ఎస్.సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రముఖ న్యాయవాది ఇజ్రాయిల్‌ను కత్తితో పొడిచి అతికిరాతకంగా హత్యచేసిన నిందితున్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టు వెంటనే విచారణ జరిపి ఉరితీయాలని ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు గణేష్‌గౌడ్ కోరారు. న్యాయవాదుల పట్ల భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ని అమాలుచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను ఖండిస్తూ మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీశైలం–హైద్రాబాద్ జాతీయ రహదారిపై న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించినట్లు గణేష్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, బార్ అసోయేషన్ సభ్యులు పాల్గొని ఇజ్రాయిల్‌ను హత్యచేసిన నిందితున్ని ఉరితీయాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. ర్యాలీ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సభ్యులు శ్రీనివాస్, ఏర్పుల రామకృష్ణ, భీక్యానాయక్, సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారని నాయవాది గణేష్‌గౌడ్ వివరించారు.

## శాసనమండలిలో మీ సమస్యలు ప్రస్తావిస్తా...

● ఎమ్మెల్సి నాగర్‌కుంట నవీన్ రెడ్డి



ఎమ్మెల్సికి వినతి పత్రం అందిస్తున్న మాదాసి మాదారి కురువ నాయకులు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 25): మాదాసి మాదారి కురువల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించి పరిష్కార దిశగా కృషిచేస్తానని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం మాదాసి మాదారి కురువల తాలుకా అధ్యక్షుడు సిందం విఠలయ్య ఆద్వర్యంలో నాయకులు ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డిని కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల్లో మాదాసి మాదారి కురువలకు ఎస్సి సర్టిఫికెట్లు అందజేశారని, కేవలం షాద్‌నగర్ నియోజకవర్గం లోనే సర్టిఫికెట్‌లు జారీ చేయడం లేదని వారు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు ఈ విషయమై హామీలు ఇచ్చినా నెరవేరలేదన్నారు. ఈ విషయమై ఎమ్మెల్సి స్పందిస్తూ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదాసి మాదారి కురువ నాయకులు బండ వెంకటేశ్, రాజు, బండ కుమార్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌ను మాడల్‌గా తీర్చిదిద్దుతాం ...

● గర్భిణీలకు చిన్నారులకు నాణ్యమైన భోజనం అందచేయాలి ● ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలి
● వంట పాత్రలు, వంట సామాగ్రిని తనికి చేసిన
● సీడీపీఓ లక్ష్మీ


చిన్నారులకు పంపిణి చేసిన భియ్యంను పరిశీలిస్తున్న సీడీపీఓ లక్ష్మీ

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 25 ): తాండూరు నియోజక వర్గంలోని ప్రతి అంగన్‌వాడీ సెంటన్‌ను మాడల్ సెంటర్‌గా తీర్చిదిద్దుతామని సీడీపీఓ లక్ష్మి లన్నారు. మంగళవారం పెద్దేముల్, చైతన్యనగర్‌తో పాటు పలు గ్రామాలల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లను అకస్మీకంగా తనికీలు చేశారు. ముందుగా అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న వంట పాత్రలు, వంట సామాగ్రి, రిజిష్టర్‌లను పరిశీలించారు. ఉదయం ఎన్ని గంటలకు సెంటర్లు ప్రారంభం అవుతున్నాయి, మీరు ఎంత వరకు ఉంటున్నారని టీచర్‌లను అడిగి తెలసుకున్నారు. ప్రతి ఒక్కరు సమపాలన పాటించాలన్నారు. సమయపాలన సక్రమంగా పాటించడం లేదని, గ్రామం నుండి ఏలాంటి చిన్న పిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవన్నారు. బియ్యం, పప్పు, నునే స్టాక్ వివరాలను ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్‌లు ఊషమ్మ, పెద్దేముల్ -2 సెంటర్ లక్ష్మిలను అడిగి తెలసుకున్నారు. గర్భిణీలకు, చిన్నారులకు నాణ్యమైన భోజనం అందచేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లకు ప్రభుత్వం అందచేస్తున్న


వివరాలు తెలసుకుంటున్న సీడీపీఓ లక్ష్మీ

వస్తువులను వారికే అందచేయాలని, ఎద్దైన పక్కదారి పడితే తప్పకుండా చర్యలు తప్పవన్నారు. జిల్లా కలెక్టర్ మంజురు చేసిన ప్రత్యేక నిధులతో అంగన్‌వాడీ సెంటర్‌లు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. చిన్నారులు అప్రల్లాదంగా ఉండేందుకు సెంటర్‌లను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచడం జరుగుతుంద న్నారు. జిల్లా కలెక్టర్ మంజురు చేసిన నిధులతో అంగన్‌వాడీ కేంద్రాలల్లో ఫ్యాన్స్ , ట్యూబులైట్లు , కిచన్‌కట్ట, కిటికీలకు జాలీ, అంగన్‌వాడీ సెంటర్‌కు కలర్, నేమ్ బోర్డుతో పాటు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. పెద్దేముల్ మండలంలో ఇప్పటి వరకు ఎన్ని కేంద్రాలు పూర్తి అయ్యాయి, ఇంక ఎన్ని సెంటర్ రులల్లో పనులు జరుగుతున్నాయన్న విషయాన్ని ఎంపీడీఓ జర్నప్పతో అడిగి తెలసుకుంటానని సీడీపిఓ తెలియచేశారు. పలు గ్రామాలల్లోని సెంటర్‌లల్లో పనులు జరిగిన పూర్తి స్థాయిలో నిధులు రాలేదన్న విషయం తెలస్తుందని, ఈ విషయం ఎంత వరకు వాస్తవం తెలసుకుంటామ న్నారు. త్వరల్లో ప్రతి సెంటర్‌లు పనులు పూర్తి చేయించి, ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌ను మాడల్ సెంటర్‌గా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ఉన్న భవనాలకు మాత్రమే ఈ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వారితో పాటు పెద్దేముల్ సుప్రవైజర్ సునితతో పాటు తదితరులు ఉన్నారు.

## ఆపదల్లో ఉన్న ప్రతి నిరుపేద
# కుటుంబాన్ని ఆదుకుంటాం...

● శాసనమండలి ఛీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి


ఎల్‌ఓసిని అందచేస్తున్న పట్నం మహేందర్‌రెడ్డి.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 25 ): ఆపదల్లో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటామని శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల నర్సపూర్ గ్రామానికి చెందిన గొడుగు బస్సప్ప ప్రమాదవశాత్తు వెన్న పూసల్లో గాయమైన నేపథ్యంలో చికిత్స కోసం హైద్రాబాద్ నిజాం ఆసుపత్రిలో చేర్చారు. ఈ నేపథ్యంలో ఆవసరమైన నిధుల కోసం చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డిని సిపారస్ చేయడంతో మహేందర్ రెడ్డి ప్రభుత్వం ద్వార రూ.2 .50 లక్షలు మంజురు చేయించాడు. అట్టి యల్‌ఓసీని పట్నం మహేందర్‌రెడ్డి హైద్రాబాద్ నివాసంలో బస్సప్ప కుటుంబ సభ్యులకు మంగళవారం అందచేశారు. ఆలాగే ఆసుపత్రి వర్గాలకు సైతం ఫోన్ చేసి మంచి వైద్యాన్ని అందించాలని తెలియచేశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదల్లో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందన్నారు. అంతేగాకుండా తాను ప్రతి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి కిరణ్‌కుమార్, ఆశోక్‌రెడ్డి, యల్లెశం, ఆశోక్, గోపాల్, నవీన్‌కుమార్, కిష్టప్ప, గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

# పంట నష్ట పోయిన రైతులను ఆదుకుంటాం..

● మార్కేట్ చైర్మన్,మహెందర్‌రెడ్డి,రములుయాదవ్‌లు.
● స్పీకర్ దృష్టికి తీసుకు పోతాం ● రైతులను ఆదుకుంటాం


పంటను పరిశీలిస్తున్న చైర్మన్

మర్పల్లి మేజర్‌న్యూస్ (మార్చి25)ఆకాల వర్షాలతో వడగండ్లు పడి తీవ్రంగా పంట నష్ట పోయిన రైతుల వివరాలను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ దృష్టికి అతిత్వరలో తీసుకుపోయి పంట నష్ట పరిహారాన్ని అందేలా కృషి చే స్తామనీ మర్పల్లి మార్కేట్‌కమిటి చైర్మన్ వై.మహెందర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజి.రాములుయాదవ్‌లు పేర్కోన్నారు.మర్పల్లి మండలంలోని బిల్‌కల్,


ప్రెస్ మీట్‌లో నాయకులు

మల్లిఖార్జునగిరి,కొంశట్‌పల్లి,తుమ్మల పల్లి గ్రామాలలో గత రెండు రోజుల క్రితం అకాలంగా వడగండ్లతో భారీ వర్షం కురువడంతో పంటలు పూర్తిగా ణస్టపోవడంతో చైర్మన్,మహెందర్‌రెడ్డి, రాములుయాదవ్,ఎం అశోక్,పార్టీ అధ్యక్షుడు టి.సురేశ్,ఏఓ శ్రీకాంత్‌లు మంగళవారం పంటలను పరిశీలించారు అనంతరం మర్పల్లి మార్కేట్‌యార్డులో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ఉల్లి,టమాట,మోక్కజొన్న,జొన్నమామిడి వంటి పంటలు వడగండ్ల వానతో పూర్తి సుమారు 200 ఎకరాలలో పంట నష్టం జరిగిందనీ ఈ విషయమై వ్యవసాయ అధికారులు సర్వేలు చేస్తూన్నారనీ అతిత్వరలో రాష్ట అసెంబ్లీ స్పీకర్ దృష్లికి తీసుకెల్ళి పంట నష్ట పోయిన ప్రతి రైతుకు పంటనష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కేట్ వైస్ చర్మన్ మల్లేశ్‌యాదవ్,ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మార్కేట్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం...



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 25)ఃకుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ సమీపంలోని పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి రథోత్సవం మంగళవారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. పాంబండ దేవాలయ కమిటి చైర్మన్ మైపాల్‌రెడ్డి, ఈవో బాలనర్సయ్య, కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, పూజారుల ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానవ అక్రమ రవాణాపై
## మహిళా సంఘాలకు శిక్షణ: ఏపిఎం శివయ్య



మహిళా సంఘాల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీఎం శివయ్య.

కోటపల్లి,మేజర్ న్యూస్ (మార్చి 25):మారుతున్న కాలంలో జరుగుతున్న సైబర్ మోసాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై మహిళ సంఘాలు అవగాహన కలిగి ఉండాలని ఏపిఎం శివయ్య అన్నారు. మంగళవారం దుర్గాపూర్ రైతు వేదికలో మహిళా సంఘాలకు సైబర్ క్రైమ్, మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి స్థానిక ఎస్సై గఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం శివయ్య మాట్లాడుతూ... సైబర్ నేరాలు లైంగిక వ్యాపారం మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై మహిళా సంఘాలు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక ఎస్సై గఫర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల ప్రజలే దేయంగా మేము బ్యాంకు నుండి కాల్ చేస్తున్నాము మీ ఖాతాకు కేవైసీ చేయాలి ఆధార్ నంబరు ఓటీపీలు అంటూ ఎవరైనా కాల్ చేస్తే ఆధార్ నంబరు ఓటీపీలను ఇవ్వవద్దని సూచించారు. నేడు జరుగుతున్న ఆన్లైన్ మోసాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీసీలు,వివోఏలు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి...

● చైతన్యనగర్‌లో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి


సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న నారాయణరెడ్డి

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 25 ):కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతుందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల చైతన్యనగర్ గ్రామంలో రూ.10 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన చైతన్యనగర్‌ను ఎమ్మెల్యే సహకారంతో అన్ని విదాల అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. మాట ఇస్తే తప్పని మనషి మన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అని అన్నారు. త్వరలో చైతన్యనగర్ గ్రామానికి ఎమ్మోల్యే సహకారంతో మరిన్ని నిధులు మంజురు చేయడం జరుగుతుంద


సీసీరోడ్డు వేస్తున్న దృశ్యం

న్నారం. ఎన్నికల్లో ఇచ్చిన హమి ప్రకారం గ్రామాలల్లో అభివృద్ధి పనులు దశల వారిగ పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రతి గ్రామంలో రూ.5లక్షల నుండి రూ.50లక్షల వరకు నిధులు మంజురు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అవసరం ఉన్న గ్రామాలకు మెదటి ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చోరువతో గ్రామాలు, పల్లెలు రూపురేఖలు మారబోతున్నాయన్నారు. మాట ఇస్తే తప్పకుండా పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అన్నారు. పెద్దేముల్ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వార పెద్ద ఎత్తున నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయాలన్న ఉద్దెశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం అయ్యాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యనగర్ మాజీ సర్పంచ్ ఆంజిలప్ప, నాయకులు లాలు , ఆశోక్ వర్ధన్‌రెడ్డి, బిచ్చప్ప, ఎండీ మైపూస్, వెంకటయ్యతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# 28న తైబజార్‌కు వేలంపాట

### ఎంపిఓ లాలయ్య



కద్దాల్, మేజర్‌న్యూస్ (మార్చి 25):కద్దాల్ గ్రామపంచాయతి 2025-26 ఆర్థిక సంవత్సర తైబజార్‌కు ఈనెల 28న వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పంచాయతి అధికారి లాలయ్య, కద్దాల్ పంచాయతి కార్యదర్శి అల్లాజీలు తెలిపారు. కద్దాల్ గ్రామపంచాయతి కార్యాలయంలో ఈనెల 28న ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే వేలంపాటలో పాల్గొనువారు 10వేల రూపాయల దరావత్తు చెల్లించాలని, అదేవిధంగా తైబజార్ వేలంలో పాల్గొనేవారు ఇంటిపన్ను, ఇతర పన్నులు గ్రామపంచాయతికి బకాయి ఉండరాదని, వారి పేరిట జి.పి పరిధిలో వేలంకు సరిపడు ఆస్థి (ఇల్లు, వ్యవసాయభూములు ) కలిగి వుండాలని ఎంపిఓ, కార్యదర్శులు సూచించారు. ఈ వేలం పాట కనిష్టంగా 9లక్షల 7వేల 750 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, కనిష్ట మద్ధతు ధరకంటే అధికంగా వేలం పాటలో దక్కించుకున్నవారికి 2025-26 సంవత్సరానికి తైబజార్ వసూలుకు అనుమతించడం జరుగుతుందని ఎంపిఓ , పంచాయతి కార్యదర్శిలు వివరించారు.ఈ అవకాశాన్ని కద్దాల్ గ్రామపంచాయతి ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని వారు కోరారు.

# బాలుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 25):బాలుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పహాడి షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. హైదరాబాద్, బండ్లగూడ, హాషమాబాగ్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ నసీరుద్దీన్, అఖిల భారత సామాజిక కార్యకర్తగా పనిచేస్తున్న ఫౌజియా బేగం అనే మహిళకు బాధ్యత వహిస్తాడు. ఈ నెల 21న ఆమె విధి నిర్వహణలో భాగంగా 1)అవి, 2) మహమ్మద్ ఇబ్రహీం, 3) సులేమాన్, 4)సల్మాన్,5) అబ్దుల్ రహీం అనే బాలలని సైదాబాద్ లోని జువైనల్ హోమ్ నుండి ఫిరోజ్ అలీ అనే వ్యక్తి ద్వారా జల్ పల్లి గేట్ లోని ఢిల్లీ దర్బార్ హోటల్ వెనుక భాగంలో ఉన్న రహమత్ అలం మదర్సాలో చేరనున్నారు. అయితే ఈ నెల 24న ఉదయం 11:30 గంటలకు మదర్సా ఇన్చార్జిగా ఉన్న మొహమ్మద్ జావేద్, వారిలో సులేమాన్, సయ్యద్ సుల్తాన్ (15) అనే బాలుడు కనిపించడం లేదని తెలియజేశాడు. ఫౌజియా బేగం బాలుడు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఫౌజియా బేగం పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇస్తార్ వేడుకలో కార్తిక్‌రెడ్డి...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 25)ః అన్ని మతాలను గౌరవించాలని బిఆర్ఎస్ నాయకులు కార్తిక్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ రోడ్డు నెంబర్ 4లో గల కమ్యూనిటి హాల్ లో ఫాజిల్, అమీర్, మొజాహిద్‌ల ఆద్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కార్తిక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్‌రె డ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, తాజుద్దిన్, బిఆర్ ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, ఉపేంద్రనాద్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, బుద్దొలు బాబు, మాల్యాద్రి నాయుడు, దిలిప్, కిరణ్ యాలల, జై, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్ మహమ్మద్, శ్రీనివాస్‌చారి, తిరుపతి, యాలల బెన్ని, హరి, రేఖ, తిరుపతి, చందు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

### మృతదేహం భద్రత కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 25) : గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది. కొందుర్గు మండల పరిధిలోని ఆగిర్యాల గ్రామ శివారులోని పల్లే ప్రకృతి వనం నవాపేట్ రోడ్డులో మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుని రాత్రి సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడిక్కడే వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని వయసు (35) ఉన్నట్లు గుర్తించారు. మృతుడు నీలిరంగు తెల్ల చుక్కల చొక్క, ప్యాంటు మట్టి రంగు దుస్తులు ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడు మహబూబ్‌నగర్ జిల్లా నవాపేట్ మండలంలోని మరికల్ గ్రామానికి చెందిన వ్యక్తిగా అనుమానం ఉన్నట్లు కొందరు అనుమానం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందే విధంగా మృతుదేహాన్ని హైదరాబాద్ ప్రభుత్వ ఉస్మానియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. వెంకార్యాల మాజీ సర్పంచ్ లింగం గౌడ్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు



రోడ్డు ప్రమాదం జరగిన స్థలాన్ని పరిశీలన చేస్తున్న సిఐ

తెలిపారు. రోడ్డు ప్రమాదం జరగిన స్థలాన్ని షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య పరిశీలించారు. మృతుని సమాచారం కోసం తెలిసిన వారు పోలీస్ స్టేషన్ 8712663332, 8712663626 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

# సోదరభావంతో పండుగలు జరుపుకోవాలి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 25)ః సోదరభావంతో పండుగలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మంగళవారం చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవరవెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకంగా నిలుస్తుందన్నారు. పండుగలు కులమతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు. హిందు, ముస్లిం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య, నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్,ముడిమ్యాల సొసైటి చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సున్నపు వసంతం, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, రాంరెడ్డి, రమేష్‌గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మంగలి యాదగిరి, మద్దెల జంగయ్య, మైనార్టీ నాయకులు బాసిత్, రాజ్ మహ్మద్ నజీర్, ఫరూక్, మోసిన్, ఖాజా పాషా, సత్తార్ అలీ, ఖాదర్ పాషా తదితరులు ఉన్నారు.



ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యేతో ముస్లీం సోదరులు

# ఏప్రిల్ 2న శ్రీ సచ్చిదానంద సాయనార్యుల వార్షికోత్సవం

- ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించిన వ్యవస్థాపకులు



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గురుమందిర వ్యవస్థాపకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 25)ః చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామంలోని శ్రీ సచ్చిదానంద సాయనార్యుల వారి 51వ వార్షికోత్సవము శ్రీశ్రీశ్రీ శ్రీసాందీప అచల ఋషి పరిపూర్ణ గురుమందిర వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు ఏప్రిల్ 2న నిర్వహిస్తున్నట్లు గురుమందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. 2న ఉదయం 5గంటలకు ప్రభాత సేవ,లఘుపూజ, 6గంటలకు సామూహిక అనుష్టానము, గురుగీతాపారాయణం, 7ః30గంటలకు శ్రీభగవద్గీత పారాయణం, 8ః30గంటలకు నగర సంకీర్తన,9గంటలకు అచల గురు జెండా ప్రతిష్ట, 10గంటలకు షోడషోపచార మహాపూజ, 11నుంచి 2గంటల వరకు వైజ్ఞానిక వేదాంత సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ గొరెటి వెంకన్న, ప్రముఖ సాహితీవేత్త భాస్కరయోగి తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి సైతం భక్తులు పాల్గొంటారని తెలిపారు. ఈపూజ కార్యక్రమాన్ని వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 25)ః చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల గ్రామంలోకి వెళ్లే సీసీ రోడ్డు పనులను మంగళవారం రూ.30లక్షల నిధులతో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్డు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. సీసీ రోడ్డు పనులను తొందరగా పూర్తి చేసి గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ వైస్ చైర్మెన్లు బ్యాగరి నర్సింలు, గిరిదర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు మంగలి యాదగిరి, వెంకట్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, మహేష్, మాణిక్యం, యాదయ్య తదితరులు ఉన్నారు.




సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# కాంగ్రెస్ అంటేనే ప్రజాపాలన

● మూడు చింతలపల్లి మున్సిపాలిటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి క్షీరాభిషేకంతో కృతజ్ఞతలు తెలిపిన శ్రేణులు



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 25): "కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా పాలనకు నిదర్శనం" అని మున్సిపాలిటీగా మూడు చింతలపల్లి మండలాన్ని ప్రకటించినందుకు కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి. ప్రజా అవసరాలను గుర్తించి, మండలాన్ని ఇతర జిల్లాల్లో విలీనం చేయకుండా నూతన మున్సిపాలిటీగా ప్రకటించినందుకు మంగళవారం స్థానికంగా వేడుకగా సంబరాలు జరిపారు. మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే తొలిసారిగా బీసీలకు 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చట్టబద్ధతను సాకారం చేయడం చరిత్రాత్మకమని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమయ్యిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు దోసకాయల వెంకటేష్, బాల నరసింహ, మర్యాల వీరేశం గుప్త, గుర్రం బస్వా రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కటికల వైద్యనాథ్, కటికల గోపీ, మాడమైన సత్యనారాయణ, బండి రవి, లక్ష్మణ్ నాయక్, కీసరి వెంకటేష్, జె.పాండు, తదితర కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే రేవంత్ సర్కార్ లక్ష్యం

● కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి మూడు చింతలపల్లి మండలానికి నీటి విడుదల ● ప్రత్యేక చొరవ చూపిన ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్



కొండపోచమ్మ రిజర్వాయర్ కాలువ గుండా నీటిని విడుదల చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్, (మార్చి,25): రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రధాన లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో భూగర్భజలాలు దారుణంగా తగ్గిపోవడంతో, పంటలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను మూడు చింతలపల్లి మండలానికి చెందిన రైతులు ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. స్వయంగా రైతులుగా ఉన్న వజ్రేష్ యాదవ్, నర్సింలు యాదవ్ తక్షణమే స్పందించి, కొండపోచమ్మ రిజర్వాయర్ ఇరిగేషన్ అధికారులతో చర్చలు జరిపారు. వారి చొరవతో మంగళవారం నుంచి కొండపోచమ్మ రిజర్వాయర్ కాల్వ ద్వారా మూడు చింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు నీటిని విడుదల చేశారు. నీటి విడుదల సందర్భంగా రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్, నర్సింలు యాదవ్ కృషిని కొనియాడుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోసకాయల వెంకటేష్, బాల్ నరసింహ, గుర్రం బస్వా రెడ్డి, బుద్ధి సత్తయ్య, బుద్ధి ఆంజనేయులు, ఇరిగేషన్ ఏఈ రాజశేఖర్, వివిధ గ్రామాల రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బంజార సేవా సంఘం, కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మార్చి 25 (మేజర్‌న్యూస్): కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం బంజార సేవా సంఘం నాయకులు నందారం ప్రశాంత్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఎక్కచెరువు తండా గ్రామ కమిటీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, హన్మ్యనాయక్, శంకరయ్య, జగ్గప్ప, సామ్యానాయక్, పాండునాయక్, హీరాసింగ్, శివరాథోడ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ ఆధ్వర్యంలో కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో నందారం ప్రశాంత్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్‌ఖాన్, జాహేద్ హుసేన్, షేక్ అహ్మద్, మొహ్మద్ రహీమ్, మొహ్మద్ నబీ తదితరులు పాల్గొన్నారు.



జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మైనారిటీ నాయకులు

# ఆదాని సిమెంట్ కర్మాగారం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్స్, బూట్ల పంపిణీ




తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చ్ 25): తాండూరు మండల పరిధిలోని బెల్కటూ గ్రామ పరిధిలో వెలిసిన ఆదాని సిమెంట్ కర్మాగారం ఆధ్వర్యంలో మంగళవారం చిట్టి ఘనపూర్ ప్రభుత్వ పాఠశాలలో 40 మంది విద్యార్థులకు బ్యాగ్స్, బూట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆదాని కంపెనీ ప్రతినిధులు నాగార్జున మాట్లాడుతూ..... చిట్టి ఘనపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా మా వంతు సహాయక సహకారాలు అందిస్తామని, విద్యార్థులకు కావలసిన వసతులకు కూడా మా యొక్క సాయం అందిస్తామని పేర్కొన్నారు. పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ..... ఆదాని సిమెంట్ కర్మాగారం మా గ్రామానికి అన్ని విధాల ఆదుకోవాలని , సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, గ్రామ పెద్దలు బసిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రమోద్, అంగన్వాడి టీచర్ భార్గవి, విద్యార్థులు పాల్గొన్నారు.



# కెసిఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేసిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

● బంట్వారం స్టేషన్‌లో పిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు




బంట్వారం, మేజర్‌న్యూస్ (మార్చి 25): ఎన్నికల సమయంలో ప్రింటింగ్ చేసి దొంగనోట్లు పంచారంటూ స్థాయిని మరిచి నిరాధారణ వాక్యాలతో కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతిసేలా మాట్లాడి ప్రజలకు తప్పుడు సాంకేతలు ఇస్తున్న కేంద్ర సహాయ మంత్రి కరీం నగర్ ఎంపీ బండి సంజయ్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని బంట్వారం పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు బందు అధ్యక్షులు ఖాజాపాషా, మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్, మబ్బు రాజు, ఎర్ర ఆనంతి, మౌలాన, సుదర్శన్, అశోక్, ఖాదీర్, కుదురత్, రావుల నర్సిములు, డాక్టర్ నర్సిములు తదితరులు పాల్గొనారు.

# పోచారంలో అక్రమ నిర్మాణం కూల్చివేసిన రెవెన్యూ అధికారులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 25) : పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశిల్దార్ డిఎస్.రజిని సూచనల మేరకు డిప్యూటి తహశిల్దార్ రాజేందర్ రెవెన్యూ సిబ్బందితో కలసి మంగళవారం ఉదయం కూల్చివేశారు. పోచారం మున్సిపాలిటీ సమీపంలోని సర్వే నంబర్ 35లో అక్రమంగా నిర్మించిన స్లాబ్‌ను పోలీసు బందోబస్తీ మధ్య జేసీబీ సహాయంతో కూల్చివేశారు. ఈ మేరకు డిప్యూటీ తహశిల్దార్ రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయి రామ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో బీఎల్‌ఏలను నియమించుకోవాలి రాజకీయ నేతలతో తహసీల్దార్ సమావేశం




రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మార్చి 25 (మేజర్ న్యూస్): రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో బీఎల్‌ఏ (బూత్ లెవల్ అసిస్టెంట్) లను నియమించుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో తహసీల్దార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు, ఓటరు జాబితాలో చనిపోయి వారి పేర్ల తొలగింపు, మార్పులు, చేర్పులు చేసుకోవాలన్నారు. బీఎల్‌ఏల నియామకంతో వివరాలను తహసీల్దార్ కార్యాలయంలో అందించాలని కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదల, క్రమశిక్షణే విజయానికి పునాది

● పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ గౌతం సూచన



విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషిస్తున్న కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 25): "కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి మూలాధారాలు. పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత, భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకొని అదే స్ఫూర్తితో ముందుకు సాగాలి," అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి మండలంలోని బృందావన్ కాలనీలో ఉన్న కుత్బుల్లాపూర్‌కు చెందిన తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, జూనియర్ కాలేజీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**విద్యార్థులతో ప్రత్యక్ష సంభాషణ**

పదవ తరగతి విద్యార్థులందరితో కలెక్టర్ వ్యక్తిగతంగా మాట్లాడారు. "మీరు భవిష్యత్‌లో ఏ గ్రూపు ఎంచుకుంటారు?", "ఏ కోర్సులు చదవాలని అనుకుంటున్నారు?" అని అడిగి, విద్యపై వారి ఆసక్తిని తెలుసుకున్నారు. "కష్టపడి చదవండి, మంచి మార్కులు సాధించండి. విద్యే భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది," అని స్పష్టం చేశారు.

**వసతి, భోజన సదుపాయాలపై సమీక్ష**

విద్యార్థుల భోజనశాలలో టేబుళ్లు, కుర్చీలు తగిన సంఖ్యలో ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం ఆహారం అందుతోందా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలన్నారు.



వంట సామగ్రి నిర్వహణపై తనికీ చేస్తున్న కలెక్టర్

**వంట సామాగ్రి నిర్వహణ – విద్యా సౌకర్యాలపై దృష్టి**

స్టోర్‌రూంలో వంట సామాగ్రిని తడి తగలకుండా శుభ్రంగా నిల్వ చేయాలన్నారు. పాఠశాల, కళాశాలలో కలిపి మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? ఇంటర్మీడియట్‌లో ఏయే గ్రూపులు ఉన్నాయి? అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు భవిష్యత్ విద్యా దిశలో మార్గదర్శనం ఇవ్వాలనీ, అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.

**భవన అద్దె – మరమ్మత్తుల సూచన:** పాఠశాల భవన అద్దె నుండి 5 శాతం మినహాయించి, చిన్నచిన్న మరమ్మత్తులు చేపట్టవచ్చని సూచించారు. బాలానగర్ రెసిడెన్షియల్ పాఠశాల సందర్శనఅనంతరం బాలానగర్‌లోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, జూనియర్ కాలేజీని కలెక్టర్ సందర్శించారు. అక్కడి విద్యార్థులను ఉత్సాహపరిచి, మిగిలిన పరీక్షలు కూడా విజయవంతంగా రాయాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కాంతమ్మ, కూకట్‌పల్లి తహసీల్దార్ స్వామి, ప్రిన్సిపల్ మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

● షాద్‌నగర్ ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి



మాట్లాడుతున్న ఏసిపి రంగస్వామి


షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 25): సమాజంలో ప్రతి ఒక్కరు ఆహ్లాదక రమైన వాతావరణంలో పండగ వేడుకలను జరుపుకోవాలని, ఐకమత్యంతో కలసి చేసుకునే వేడుకలు సమాజాభివృద్ధికి తోడ్పడుతాయని షాద్‌నగర్ ఏసిపి ఎన్‌సిహెచ్ రంగస్వామి పిలుపునిచ్చారు. మంగళ వారం రంజాన్, ఉగాది పండగల నేపథ్యంలో పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్లో పట్టణ సిఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శాంతి సంఘంసమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల నాయకులతో పాటుగా అధికారులు హాజరయ్యారు. శాంతి సంఘ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ మతసామరస్యానికి షాద్‌నగర్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ ప్రాంతంలో ఏ పండగలు, వేడుకలు జరిగినా కుల మతాలకు అతీతంగా అందరూ ఆయా వేడుకల్లో పాల్గొన డం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. రంజాన్ , ఉగాది పర్వదినాల సందర్భంగా పోలీసు శాఖ తరపున సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయన్నారు. పట్టణంలో శాంతి బద్రతల పరిర క్షణకు రాజకీయ పార్టీల నాయకులు, కులసంఘాల నేతలు ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. హిందు, ముస్లింలు ఒకరినొకరు గౌరవించుకుంటూ పండగల వేళ శుభాకాంక్షలు తెలుపుకోవడం షాద్‌నగర్‌లో ప్రతి పండగ సందర్భంలో చూస్తూ ఉంటామన్నారు. ఐకమత్యంతో సమాజంలో జీవించినట్లయితే విజయాలు ప్రతి ఒక్కరి వెన్నంటే ఉంటాయన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ మహ్మద్‌అలీఖాన్ బాబర్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, సీనియర్ నాయకులు న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేత జమృత్ ఖాన్, ముస్లిం మైనారిటీ యువత అష్రఫ్, మక్తార్ అలీ, ముబీన్ ఘోరి, అబ్దుల్ జామి, మాజీ కౌన్సిలర్ సర్వర్‌పాషా, సీనియర్ పాత్రికేయుడు మోయిజోద్దీన్, షాకీర్, రబ్బాని, మసూద్‌అలీ, మన్సూర్, బీరప్పలతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# అలియాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

● అలియాబాద్ మున్సిపాలిటీ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 25): అలియాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత కంఠం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా కంఠం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, సోమవారం అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో, అలియాబాద్ మున్సిపాలిటీగా రూపుదిద్దుకుంటుండ టంతో గ్రామస్తులలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఇది పేద, బడుగు, బలహీన వర్గాలకు నూతన ఆశాజ్యోతి అని అభివర్ణించారు. అలియాబాద్ మున్సిపాలిటీ ఏర్పాటు కోసం ప్రత్యేకంగా కృషి చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ పూర్ మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, అలియాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు టి. యాదగిరి, బి. మల్లేష్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. రాము, జి. నాగమల్ల రెడ్డి, పి. అశోక్, ఎం. ప్రకాష్ గౌడ్, రాంచేందర్ రెడ్డి, పి. శ్రీనివాస్, టి. నర్సింగరావు, టి. శివ తదితరులు పాల్గొన్నారు.





రాజ్ భూపాల్ గౌడ్ ని కలిసిన షేర్ సింగ్ యోగిజల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 25):రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన రాజ్ భూపాల్ గౌడ్ ను, జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల వేసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, సంజు భాయ్, మహదేవ్, బండప్ప తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 25):సూర్య కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ, బృందావన కాలనీ 17వ వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చేపట్టారు. గత వారంలో సూర్య నేటి దినపత్రికలో డ్రైనేజీ మురుగు.... దుర్వాసనతో పరుగు, అనే కథనం ప్రచారం అయ్యింది. ఈ మేరకు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, స్థానిక మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ కాలనీలో పర్యటించి, డ్రైనేజీ సమస్యకు చెక్ పెట్టారు. గల్ఫర్ మిషిన్ సహాయంతో మంగళవారం ఉదయం మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో గల సమస్యలను ప్రజలు ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మున్సిపాలిటీ ప్రజలు కాలనీ సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో తెలియజేస్తే, వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ జిహెచ్‌ఎంసి సూపర్వైజర్ బి కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లపై పోలీసుల దౌర్జన్యం అరెస్టులను ఖండిస్తున్నాం

● ఆశా వర్కర్ల అరెస్టుపై సిఐటియు తరపున నిరసన




ఆశ వర్కర్లను అరెస్టుపై నిరసన కార్యక్రమం.

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 25): ఆశా వర్కర్లపై పోలీసులు దౌర్జన్యం అరెస్టులను ఖండిస్తూ బాలాపూర్ చౌరస్తా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికులపై ప్రేమ చూపెట్టి ఇప్పుడు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయమని అడిగితే ఆశా వర్కర్లపై పోలీసులు దాడిని అరెస్టులు సమంజసం కాదని హెచ్చరించారు. కనీస వేతనం రూ. 18,000 వేలు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ ఇన్సూరెన్స్ లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని వెంటనే కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం బాలపూరులోని మహనియుల సర్కిల్లో చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాదయ్య, వి.శేఖర్ యాదవ్, ప్రకాష్ చారి, దాసరి బాబు, రమేష్, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్లు అధ్యక్షురాలు నీలావతి, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కోశాధికారి బి సుజాత, ఆశ వర్కర్లు సిఐటియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారికి...రైతులు వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్ (మార్చి 25): భాగ్యనగర రైతు సేవా సహకార సంఘం చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి తో పాటు డైరెక్టర్స్ కలిసి జిల్లా రెవిన్యూ అధికారికి రైతు రుణమాఫీ, రైతు భరోసా గురించి వినతి పత్రాన్ని అందజేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలోనున్న భాగ్యనగర రైతు సేవా సహకార సంఘం చైర్మన్ మర్రి నరసింహారెడ్డి వైస్ చైర్మన్ బంగారు బాబు సహకార సంఘం డైరెక్టర్స్ కలిసి మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారికి రైతు రుణమాఫీ, రైతు భరోసా గురించి వినీత పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పెత్తుల పుల్లారెడ్డి ఎల్చాల సుదర్శన్ రెడ్డి, సంఘం సెక్రెటరీ పిండి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.